# షాక్




## పి. డి. వి. రామచంద్రుడు

వైజాగ్‌నుండి ఏస్కోట వెళుతున్నాను బస్సులో. కొత్తవలస బస్సు స్టాండ్‌లో బస్సు ఆగింది. ఆగిన వెంటనే టికెట్లకోసం కండక్టర్ దగ్గిర ప్రయాణీకులు గుమిగూడారు, దిగే ప్రయాణీకులను దిగనీయకుండా! వెంటనే కండక్టరు బస్సు దిగి ఓ రెండు గజాలు పక్కకు వెళ్లి టికెట్స్ ఇయ్యటం మొదలు పెట్టాడు. ప్రయాణీకుల రద్దీ కూడా అటుపక్కకు వెళ్లి కౌలాహలం తగ్గిపోయింది. ఈ కోలాహలమైతే తగ్గింది కాని, మరో కోలాహలం ఎక్కువై పోయింది. బస్సు డోర్‌వద్ద టికెట్స్ కౌనేవారి అడ్డు లేకపోవడంవల్ల, దిగవలసిన ప్రయాణీకులు దిగిపోవడం వల్ల, అంతవరకు బస్సు కిటికీలవద్ద సోడాలు, జంతికలు, అనాసముక్కలు, జొన్న వగైరాలు అమ్ముకునే చిల్లర వర్తకులు ఒక్కసారిగా బస్సులో

**అరటిపళ్ళు అణాకు ఒకటి ఇస్తానని వాడంటే— "పావలాకి ఎనిమిది ఇస్తే తీసుకుంటాను!" అన్నాడు బాబయ్య. ఏమిటీ దారుణమైన బేరం అంటే— "నువ్వూరుకోరా, కుంకా! ఈ రాస్కెల్స్ పైకి ఇలా కనిపిస్తారు కాని వీళ్ళని గురించి నీ కసలు ఏమీ తెలియదు. ఈ చిల్లర అమ్మకాలలోనే వీళ్ళు ఎక్కువ లాభాలు గడిస్తారు. సేల్స్‌టాక్స్ ఫ్రీ గదా!" అన్నాడు బాబయ్య.**

జోరబడి దాడి చెయ్యడం మొదలు పెట్టారు. నా కిలాంటి వంటే చెడ్డ చిరాకు. కాని, బస్సు దిగి వెళ్లి బయట నించుని పోజులు కొట్టటమంటే అసలు కిట్టదు. అందుకని తప్పనిసరిగా బస్సులోనే కూర్చుండిపోయాను. దీనికి తోడు నాకు వరసకు బాబయ్య అయ్యే పెద్దమనిషి ఒకతను నాతోబాటు విస్కోటవరకు ప్రయాణం చేస్తున్నాడు. అందుచేత ఈ చిల్లరవర్తకుల దాడి భరించగలిగానేకాని, బస్సు దిగలేదు.

మా బాబయ్య నాకంటే నాలుగేళ్ళు పెద్ద. వయస్సు ముప్ఫై సంవత్సరాలుంటాయి. కాని, ఈ వయస్సులోనే అన్నింటికీ పరమ చాదస్తం. ప్రతీవాళ్ళ దగ్గిర, పూర్వసువాసినులలాగ, బేరం చేస్తాడు. కాని, ఏమీ కొనడం లేదు. ఆ బేరం పద్ధతికూడా మరీ హారిబుల్. ఉదాహరణకు:—

"ఏయ్, అరటిపళ్ళా! ఎలా ఇచ్చావ్?"

"అణా కొకటండి."

"పావలాకి ఎనిమి దిస్తే తీసుకుంటాను!"

"కిట్టదు, బాబూ!"

"పోన్లే, వెళ్లిపో."

వాడటు వెళ్లగానే నే నడిగాను: "ఏమిటి, బాబయ్యా, అంత దారుణంగా బేరం చేస్తున్నావ్? పండుకు పండలు జీతాలు తెచ్చుకునే మనమే ఈ అధిక ధరల రోజుల్లో రోజు సుఖంగా గడవక టకటకలాడి పోతుంటే, వాడికి కనీస లాభమైనా లేకపోతే, వాడు భార్యా పిల్లలతో గెటాన్ కావట మెలాగ? నువ్వు బేరం చేయుటంలో అసలు ఔచిత్యం లేదు."

"నువ్వూరుకోరా, కుంకా! ఈ రాస్కెల్స్ పైకి ఇలా కనిపిస్తారు గాని, వీళ్లని గురించి నీ కసలు ఏమీ తెలియదు. ఈ చిల్లర అమ్మకాలలోనే వీళ్లు ఎక్కువ లాభాలు గడిస్తారు. సేల్స్‌టాక్స్ ఫ్రీగదా! చూడు, ఇప్పుడు వాడు అలా వెళ్లిపోయాడు గానీ, పావలాకి ఆరిస్తానంటూ వస్తాడు. అయినా, వాడికిఒక్కొక్క పండుకి కనీసం అర్ధణా లాభం ఉంటుంది. ఎందుకంటే మరీ చవగ్గా లాటుబేరంలో లేతగెలలు కొనేసి, గాదరలో ఊరేస్తారు. అందుకనే నే నెప్పుడూ బేరం చేస్తాను."

ఇంతలోనే మా బాబయ్య చెప్పినట్లుగా ఆ అరటిపళ్ల వర్తకుడు మా దగ్గిరికి వచ్చి అన్నాడు, "బాబయ్యా! పావలాకి ఆరు తీసుకోండయ్యా!"-అని. నేను, నాతోబాటు మిగతా ప్రయాణీకులం మా బాబయ్యవైపు ఆశ్చర్యంగా చూశాం. మా బాబాయి బ్రహ్మాండమైన పోజు కొట్టాడు, విలన్‌ని కొట్టి, హీరోయిన్‌ని చేజిక్కించుకున్న స్టంట్ హీరోలాగ!

"లేదురా, అబ్బాయ్! పావలాకి ఎనిమి దిస్తే ఇయ్యి, లేకపోతే వెళ్లిపో. నా దొక్కటే మాట. ఇన్ని బేరాలైతే నాకు పరమ చిరాకు" అన్నాడు. మరి కాస్త పోజు పెంచాడు.

"నా క్కిట్టదని ఇందాక నే సెప్పాను గదా" అని కాస్త చిరాకు పడుతూనే ఆ కుర్రాడు వెళ్లిపోయాడు. మళ్లీ రాలేదు. మా బాబాయిముఖం మారని పావలాలాగ తయారయ్యింది. నాకు జాలి వేసింది. మా బాబాయిని గురించి కాదు, ఆ పండ్ల వర్తకునికి కలిగిన డిజ్‌అపాయింట్‌మెంట్‌ని గురించి.

మరో రెండు నిమిషాలకు సోడా వర్తకు డొకడు వచ్చాడు. అతనికి సుమారు అరవై సంవత్సరాల వయస్సుంటుంది. ఈ వయస్సులోకూడా అతను 'స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్స్' స్థితిలో ఉండటం చూచి, ఇరవై సంవత్సరాల వయస్సు గలిగిన ఈ సర్వ స్వతంత్ర ప్రజాస్వామిక భారత భూమికి కలిగిన దయనీయ స్థితికి జాలి పడ్డాను. ఈ తారనుకూడా విడిచి పెట్టలేదు మా బాబాయి.

"రెండు సోడాలు కొట్టు" అన్నాడు మా వాడు.

"నా కొద్దు" అన్నాను. ఆ నాటి స్థితి చూస్తే నా కేమీ తాగాలనిపించ లేదు.



కపోత సందేశం చిత్రం— అన్నవరపు కోటేశ్వరరావు (గుంటూరు - 1)



"అయితే, ఒకటి కొట్టు."

ఆ సోడాల తాత ఒక సోడా కొట్టి మా బాబయ్య కిచ్చాడు.

"అక్కర్లేదు" అన్నాడు మావాడు.

నేనూ, మిగతా ప్రయాణీకులం ఆశ్చర్యంగా మా బాబయ్యవైపు చూచాం. ఆ చూపులో అతనంటే కొంచెం అసహ్యంకూడా మిళితమై ఉంది. అందరకూ అత నొక అట్రాక్షన్ పాయింట్ అయాడు.

"అదేంటి, బాబూ! కొట్టేసినెన్క నాకు పోయినా, సోడా దండగ కదా, బాబూ!" అన్నాడు ఆ సోడాల ముసలి తాత, అత్యంత దీనంగా.

పాపం, ఆ తాతకి వచ్చేది సోడాకి పైస లాభం. అందులో ఈ సోడా కొట్టేసిన తరవాత ఎవరూ తాగకపోతే తనైనా తాగాలి, లేదా ఒలక బోయాలి. అంటే, మామూలుగా వచ్చే పైసా లాభం పోవడమే గాక, అసలు ఖరీదు అయిదు పైసలూ—అంటే మొత్తం ఆ రోజుకు ఆరు పైసలు నష్ట మన్న మాట ఆ తాతకు. నాకు అతన్ని చూస్తే జాలి వేసింది. నేను పైసలు తీసి ఇచ్చేస్తానంటే నన్ను అడ్డుకున్నాడు మా వాడు. పైగా ఆ కఠిన హృదయు డొక పెద్ద లెక్చ రిచ్చాడు.

"ఆగరా! నువ్విస్తావెందుకు? చూడు, ఈ రాస్కెల్ ఎలాంటి సోడా తెచ్చాడో! అందులో గాస్ లేదు, పాడూ లేదు. సోడా కొట్టినప్పుడు శబ్దం కాలేదు సరికదా, 'టుస్' మంది. అంటే అందులో గాస్ లేదన్న మాటే గదా. నీళ్ళ వట్టి మంచినీళ్ళ అమ్మి, డబ్బులు సంపాదించాలని చూస్తారు. అసలు ఈ దేశంలో అందరికీ ఇదో ఆచారమై పోయిందిలే. అవతలివాడిని పట్టి కొట్టించి, కష్టపడకుండా సంపాదించాలనే ప్రతివాడి 'మాటో'ను. కాని, ఈ గాస్ లేని చప్పనీళ్ళ తాగి, ఆరుపైసలూ అర్పించటానికి నే నేం దద్దమ్మను కాను."

"పోనీలే, బాబాయ్! మన సిగరెట్ ఖర్చంత లేదు. ఆరు పైసలూ ఇచ్చేయ కూడదూ!"

"నీ కంత డబ్బు దూలగా ఉంటే, దానికి సరైన ఖర్చు నేను చూపిస్తాను గానీ... సోడా తారా! ఇక నువ్వెళ్ళచ్చు!"

"మరి, బాబూ, దీని సంగతో..."

"దీని సంగతీ లేదు, నీ సంగతీ లేదు" అంటూ ఆ తాతకు మరో మాట మాట్లాడటానికి వీలు లేకుండా దబాయించి పారేశాడు. ఆ తాత ఏదో సణుక్కుంటూ దిగిపోయాడు. కిటికీ పక్కన కూర్చుండటం మూలంగా నేను అంతా గమనిస్తూనే ఉన్నాను. అలా సణుక్కుంటూన్న సోడాల తాతను ఒక సోడాల కుర్రాడు చూచాడు.

"ఏంటి,తాతా, ఎవర్నితిడతన్నావ్?"

"తిట్టటం కాదురా, నా కరుమ ఏడస్తన్నా!"

"ఏంటి జరిగినాది?"

"అల్లా పెద్దమనిషి ఎవులో సోడా కొట్టించి, గాస్ నేదంటూ తాగకుండ తిప్పేసినాడు."

"అహా! అట్టాగా? ఏదీ నీ ఓపెనర్ ఏదీ?"

ఆ తాత తన సోడా ఓపెనర్ని చూపించాడు. కుర్రాడు తల పంకించాడు.

"ఇధిగో, తాతా, సూశావా? నీ ఓపెనర్‌కి రబ్బరుముక్క లేదు. అందు కనే నువ్వు కాయ కొట్టినప్పుడు 'కీస్' మంటూ సప్పుడు సెయ్య కుండా తుస్సుమన్నాది కాయ. ఇన్నే ళ్లొచ్చినై గానీ, నీ కింకా బిగినెస్ తెలీదు, తాతా!"

"మరిప్పుడేటి సెయ్యటం?"

"సోడా ఒలకపోసేసినావేటి?"

"నేదు."

"అట్టైతే ఆ కాయిట్టా గియ్యి!"

ఆ తాత, మా బాబయ్య వద్దన్న కొట్టేసిన సోడాసీసా నీటితోబాటు ఆ కుర్రాడి కిచ్చాడు. అతను పక్కనే ఉన్న తన బడ్డీ కెళ్లి మిషన్‌లో సీసా పెట్టి, రెండు తిప్పులు తిప్పి, సీసా బయటకు తీశాడు. అల్లికాయ యథా స్థానంలోకి—అంటే సోడాసీసా మూతిని బిగించేసి, వచ్చింది. ఆ కుర్రాడు, "సూడూ, సిన్న మాజిక్ సేత్తాను" అంటూ సోడా తీసుకుని తిన్నగా మా దగ్గిరికి వచ్చాడు.

"బాబయ్యా! ఎవులండీ, ఇందాక సోడాలో గాస్ లేదన్నారట. ఇదిగో, బాబూ, మంచిది తీసుకొచ్చాను."

"నేనే" అన్నాను మా బాబయ్య.

"ఇది మళ్లీ మీ కోసరం పత్తేకంగా కొత్తగా గాస్ పట్టాను, బాబూ! కొట్టమంటారా?"

మళ్లీ ప్రయాణీకులందరూ తమ దృష్టిని మా బాబయ్యవైపుకు కేంద్రీక రించారు. మా బాబాయి సోడావాలా వైపు తిరిగి సీరసంగా "ఊఁ" అన్నాడు. ఆ సోడా కుర్రాడు వెంటనే రబ్బర్ ఓపెనర్‌తో సోడా కొట్టాడు. ఆ కొట్టటంలో ఏ టెక్నిక్ ఉపయోగించాడోగానీ, అది చాలా పెద్ద 'క్వీం. . . ం. . . య్. . . య్. . .' మంటూ శబ్దం చేసింది, మా అందరి చెవుల తుప్పు వదిలిపోయేలాగున. మా బాబాయి



ఫోటో—శ్రీ జ్యోతి బక్షి (దుర్గాపూర్–5)

**వెలుగు వెల్లువలు**

…డా "చాల్లేరా, బాబూ! ఇంక …పు" అంటూ చెవులు మూసు…న్నాడు.

"నూశారా, బాబూ! తమ కోసరం …త్యేకంగా ఎంత గాస్ పట్టానో!"

ఎలాగైతేనేమి సోడా తాగటం అనే కార్యక్రమం పూర్తయింది. ముఖం ఆముదం తాగినవాడి ముఖంలాగా తయారయింది! లెక్కపెట్టి ఆరు పైసలూ తీసి ఆ కుర్రాడి చేతిలో పెట్టాడు బీదమానవుడు!

"అదేటి, బాబూ, ఆరు పైసలిస్తా…ర్రేటి?"

"ఏం రేం తేట్?" దీర్ఘం తీశాడు మా గురుడు.

"పది పైసలండీ!"

"ఆరు పైసలే కదయ్యా?"

"అది మామూలు సోడావండీ. ఇది మీ కోసరం ప్రత్యేకంగా, స్పెషల్‌గా, కొత్తగా గాస్ పట్టావండీ!"

"అంఐతే?"

"అందుకనే మీకు ముందుగాలే సెప్పాము గదా, అప్పుడే అడిగాము కొట్టనా అవి!" సంజాయిషీ ఇచ్చాడు సోడాకుర్రాడు.

అప్పటికే ప్రేక్షకులందరూ తన వైపు చూడటంవల్లనో ఏమో మా వాడు మారేమీ మాట్లాడకుండా అతని పది పైసలూ ఇచ్చేశాడు. ఆ కుర్రవాడు గంతులు వేసుకుంటూ వెళ్ళిపోయి, ఆ పది పైసలూ ఇందాకటి తాతకి ఇచ్చాడు. ఆ తాత ముఖం ఆనందంతో కాంతివంతమైంది. అది చూచిన కుర్రాడి ముఖంలో ఏదో తృప్తి గోచరించింది నాకు.

మరలా ప్రయాణీకులు ఎక్కే కోలాహలం మొదలైంది. బస్సు బయలుదేరింది. నా మనస్సులో ఆత్రుత మరీ ఎక్కువ కాసాగింది. మా వాడికి భలే శాస్తి జరిగింది. శాస్తే గాకుండా మా వాణ్ణి గొప్ప ఫూల్‌ని చేశాడు ఆ సోడాల కుర్రాడు.

అదే అన్నాను మా బాబాయితో. "బాబాయ్, ఏ వ్వా కుర్రాడు గొప్ప ఫూల్‌ని చేశాడు."

"అంటే?!"

"అంటే ఏముంది? మన్ను మొదట్లో వద్దన్న, కొట్టేసిన సోడాని ఆ తాత దగ్గిరివించి ఈ కుర్రాడు తీసుకుని మిషన్లో పెట్టి రెండు సార్లు మాత్రమే తిప్పాడు. అల్లికాయ యథాస్థానానికి వచ్చేసింది. రబ్బరు ముక్క ఉన్న ఓపెనర్‌తో కొట్టడం మూలంగా కొట్టినప్పుడు అంత సౌండ్ వచ్చింది. కాని గాస్ మాత్రం మామూలుగానే ఇదివరకటి అంతే ఉంది. కాగా నీకు వరో నాలుగు పైసల నష్టం మాత్రం కలిగింది!"

"ఇదంతా నీ కెలా తెలిసింది?"

"కిటికీలోనుంచి అంతా చూస్తూనే ఉన్నాను."

కాస్సేపు పశ్చాత్తాప పడినవాడిలా దీనంగా పెట్టాడు ముఖం.

"నేనూ చూశాను!" అన్నాడు రెండు నిమిషా లాగి.

ఒక్క నిమిషం ఆశ్చర్యంతో మాట్లాడలేక పోయాను! ఇప్పుడు నేను పెద్ద ఫూల్ నయ్యాను. చూచీకూడా ఎందుకు తీసుకున్నాడో అర్థం కాలేదు నాకు. అదే మాట అడిగాను అతన్ని.

"మరి చూచీకూడా ఎందుకు తీసుకున్నావ్?"

"అంటేవాళ్ళ గొడవతోనే అందరూ నా వైపు అసహ్యంగా చూశారు. ఇంక ఇప్పు డీ సోడా తీసుకోకపోతే మీ రందరూ నన్ను పురుగుని చూసి నట్లు చూస్తారు. ఈ కుర్రాడుకూడా నన్ను గొడవ పెట్టేసేట ట్లున్నాడు. అందుకని ఇంక మారు మాట్లాడకుండా తాగేశాను!"

"పోనీలే, కానీ పది పైసలివ్వకుండా ఉండవలసింది."

"కాని వాడి వాలకం చూస్తే కొట్టేటట్లుంటేను, భయం వేసింది!"

'అంతేగాని ఆ ముసలివాడిని చూస్తే జాలి వెయ్యలే దన్న మాట. అందుకనే దెబ్బకు దెయ్యం సహితం జడుస్తుం దంటారు. నాన్నా, మనం దెబ్బకు, టెరనీకి మనుష్యులం గాని, మాన వత్వానికీ, మంచితనానికీ మాత్రం ఏమన్న మనుష్యులం కాము.' నిట్టూ రుస్తూ, మనస్సులోనే గొణుక్కున్నా నీ మాటలు. నాకు తెలుసు, పైకి అన్నా కాని మా బాబయ్యలాంటి వాళ్ళ వీటి అర్థం గ్రహించుకోలేరు. పైగా, నన్నే ఫూల్‌ని చూసినట్లు చూస్తారు. అందుకనే మావాడు సోడాకుర్రాణ్ణే చూసి భయం వేం దనగానే వారు మూమకుని కూర్చున్నాను, మారు మాట్లాడక! ★